# ఢిల్లీ హైకోర్టులో ఎమ్మెల్సీ కవితకు చుక్కెదురు

- కవితకు బెయిల్ నిరాకరించిన ఢిల్లీ హైకోర్టు
- సీబీఐ, ఈడీ వాదనలతో ఏకీభవించిన న్యాయస్థానం
- మూడు నెలలకు పైగా తీహార్ జైల్లో కవిత



-మిగతా 3లో

పెన్ పవర్
తెలంగాణ రౌండప్
మంగళవారం 2 జూలై 2024 పేజీలు 8

దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్‌లో అక్రమ నిర్మాణాల కూల్చివేత..



## మల్లంపేట్ మాదాసు కాలనీలో...
# మున్సిపల్ కూల్చివేతలు..!




పెన్ పవర్ EXCLUSIVE ఎఫెక్ట్

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 1: దుండిగల్ మున్సిపల్ మల్లంపేట్‌లో మున్సిపల్ అధికారులు కూల్చివేతలు చేపట్టారు.. "పెన్ పవర్" దినపత్రికలో "మల్లంపేట్‌లో..! ఒప్పంద అక్రమ నిర్మాణాలు"..! అన్న వార్తా కథనానికి స్పందించారు.. మున్సిపల్ కమిషనర్ కె.సత్యనారాయణ ఆదేశాలతో మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ సిబ్బంది సోమవారం మాదాసు రామచంద్ర కాలనీలో రెండు అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు.. తాతారావు అనే వ్యక్తికి చెందిన అక్రమ నిర్మాణం..! మార్వాడికి ఒక అక్రమ నిర్మాణంపై కూల్చివేతలు చేపట్టారు.. గ్రామ పంచాయతీ అనుమతుల పేరిట ఓ ప్రజాప్రతినిధి అండతో అక్రమ నిర్మాణం చేపడుతున్నట్లు సమాచారం..



-2లో

- కమిషనర్ కె.సత్యనారాయణ ఆదేశాలతో రెండు అక్రమ నిర్మాణాలు కూల్చివేత..
- మిషనరీల కొరతతో మరికొన్ని నిర్మాణాలను నేడు (మంగళవారం) కూల్చివేస్తామన్న కమిషనర్..
- "పెన్ పవర్" వార్తా కథనానికి స్పందించిన మున్సిపల్ అధికారులు..
- మల్లంపేటలో వరుస కూల్చివేతలు ఉంటాయన్న కమిషనర్..

# మేడ్చల్ కలెక్టరేట్‌లో.. అభిషేక్ అగస్త్యకు వీడుకోలు..



ఖమ్మం మున్సిపల్ కమిషనర్‌గా బదిలీపై వెళ్తున్న.. అభిషేక్ అగస్త్య ఐఏఎస్..

- కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అభిషేక్ అగస్త్యను శాలువాతో సత్కారం..
- జిల్లా సమీకృత కలెక్టరేట్ సముదాయంలోని అధికారులు అభిషేక్‌కి పూలబోకెలతో వీడ్కోలు..
- 2022 నవంబర్ 9న మేడ్చల్ జిల్లా (స్థానిక సంస్థలు) అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు..

-2లో

అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి, కలెక్టర్ గౌతమ్ అభిషేక్ అగస్త్యకి సన్మానం..

## మేడ్చల్ కలెక్టరేట్ ప్రజావాణికి.. 114 దరఖాస్తులు..

- అర్జీలని స్వీకరించిన కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి..చ
- ప్రజావాణిలో పెండింగ్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశం..

-3లో




మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు..

# మల్లంపేట్ మాదాసు కాలనీలో.. మున్సిపల్ కూల్చివేతలు..!





- మొదటి పేజి తరువాయి

తాతారావుకు సంబంధించిన అక్రమనిర్మాణం విషయంలో లావణ్య అనే మహిళ తమకు గ్రామ పంచాయతీ అనుమతులు ఉన్నాయని, మున్సిపల్ అధికారులకు చెప్పడం గమనార్హం.. నాయకుల అండచూసుకుని అక్రమ నిర్మాణ దారులు విధులకు ఆటంకం కలిగించినట్లు తెలుస్తోంది.. కూల్చివేతల సమయంలో నిర్మాణ దారులు, సోమవారం మద్యాహ్నం సమయంలో చర్యలకు అడ్డుపడి కాసేపు వాగ్వాదానికి దిగినట్లు సిబ్బంది తెలిపారు..

**మల్లంపేట్‌లో వరుస కూల్చివేతలు ఉంటాయని..! అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదని కమిషనర్ సత్యనారాయణ తెలిపారు.. కూల్చివేతలకు యంత్రాలు సరిపడా లేనందున, సోమవారం రెండు అక్రమ నిర్మాణాలపై కూల్చివేతలు చేపట్టామని..! మిగతావి నేడు మంగళవారం కూల్చివేస్తామని మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు తెలిపారు.. చర్యలకు అడ్డుపడిన తాతారావు, లావణ్య అక్రమ నిర్మాణంపై చర్యలు కొనసాగుతాయని తెలిపారు.. మాదాసు రామచంద్ర కాలనీలో సుమారు నాలుగు అక్రమ కట్టడాలకు ఓ ప్రజాప్రతినిధి సిఫార్సులు ఉన్నట్టు సమాచారం..**

# మేడ్చల్ కలెక్టరేట్‌లో.. అభిషేక్ అగస్త్యకు వీడుకోలు..

## ఖమ్మం మున్సిపల్ కమిషనర్‌గా బదిలీపై వెళ్తున్న.. అభిషేక్ అగస్త్య ఐఏఎస్..



అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి, కలెక్టర్ గౌతమ్ అభిషేక్ అగస్త్యకి సన్మానం..





- కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అభిషేక్ అగస్త్యను శాలువాతో సత్కారం..
- జిల్లా సమీకృత కలెక్టరేట్ సముదాయంలోని అధికారులు అభిషేక్‌కి పూలబోకెలతో వీడ్కోలు..
- 2022 నవంబర్ 9న మేడ్చల్ జిల్లా (స్థానక సంస్థలు) అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 1:** మేడ్చల్ జిల్లాలో లోకల్‌బాడి అదనపు కలెక్టర్‌గా మంచి పేరుతెచ్చుకున్న అభిషేక్ అగస్త్యను కలెక్టర్ గౌతమ్ ప్రశంసించారు.. సోమవారం మేడ్చల్ కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) అభిషేక్ అగస్త్య ఖమ్మం మున్సిపల్ కమిషనర్ గా బదిలీఫై వెళ్తున్న సందర్భంగా,ఆయనకు ఆత్మీయ సన్మాన సభ ఏర్పాటు చేశారు.

అనంతరం కలెక్టర్ శాలువా, పూల భోకేతో ఘనంగా సన్మానించారు. అదనపు కలెక్టర్ విజేందర్ రెడ్డి, లా ఆఫీసర్ చంద్రావతి కూడా శాలువా, భోకేలతో సత్కరించారు.అనంతరం జిల్లాకు చేసిన సేవలు మరవ లేమని, అధికారులు కొనియాడారు..

నవంబర్, 9, 2022 న మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) అభిషేక్ అగస్త్య భాద్యతలు స్వీకరించిన ఆయన..! అందరినీ సమన్వయం చేసుకుంటూ, పనితీరులో సమర్ధుడైన అధికారిగా అభిషేక్ అగస్త్య మంచి పేరు తెచ్చుకున్నారని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ కొనియాడారు.. మున్సిపల్ కమిషనర్‌లు, జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు కూడా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్యను శాలువాలతో సన్మానించి, మోమెంట్ లు అందజేశారు..

# మేడ్చల్ కలెక్టరేట్ ప్రజాణికి.. 114 దరఖాస్తులు..



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు..





ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి..

- అర్జీలని స్వీకరించిన కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి..
- ప్రజావాణిలో పెండింగ్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశం..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 1:**రాష్ట్ర స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ఇప్పటివరకు మేడ్చల్ జిల్లాకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆదేశించారు.. ప్రజావాణి మీటింగ్ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి జిల్లా కలెక్టర్ గౌతమ్ దరఖాస్తులను స్వీకరించారు.. కలెక్టర్ మాట్లాడుతూ అధికారులందరూ తమ పరిధిలో ఇప్పటివరకు ప్రజావాణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, మీ పరిధిలో పరిష్కరించలేని దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి ఆన్‌లైన్‌లోనే దరఖాస్తుదారునికి వివరణ ఇవ్వాలని సూచించారు.. ప్రజావాణి కార్యక్రమంలో (114) దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.. ఈ కార్యక్రమాన్ని వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పల్లా రాజేశ్వర్ రెడ్డి సహా ఇతర విద్యార్థి నాయకుల అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నా: హరీశ్ రావు

నిరుద్యోగుల తరపున గాంధీ ఆసుపత్రిలో మోతీలాల్ నాయక్ ఆమరణ నిరాహారదీక్ష

ఆయనను పరామర్శించేందుకు వెళ్తున్న రాజేశ్వర్ రెడ్డి సహా ఇతర విద్యార్థి నాయకుల అరెస్ట్

దీనిపై 'ఎక్స్' వేదికగా స్పందించిన మాజీ మంత్రి హరీశ్ రావు

అక్రమ అరెస్టులు చేసిన వారిని తక్షణం వదిలిపెట్టాలని డిమాండ్



హైదరాబాద్ పెన్ పవర్:నిరుద్యోగుల ఉద్యమానికి మద్దతు తెలుపుతూ మీడియాతో మాట్లాడుతుండగానే బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఏనుగుల రాకేష్ రెడ్డి, తదితరులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీనిపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించారు. గాంధీ ఆసుపత్రిలో ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్న మోతీలాల్ నాయక్ ను పరామర్శించేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు పల్లా రాజేశ్వర్ రెడ్డి సహా ఇతర విద్యార్థి నాయకులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. నిరుద్యోగుల డిమాండ్లు పరిష్కారించాల్సింది పోయి, పరామర్శించేందుకు వస్తున్న వారిని అడ్డుకోవడం అప్రజాస్వామికమని ఆయన పేర్కొన్నారు. ఇదేనా మీ ప్రజా పాలన? అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు. ఎన్నికల సమయంలో హామీలతో ఊదరగొట్టిన నాయకులకు నిరుద్యోగుల ఆవేదన ఎందుకు అర్థం కావడం లేదని హరీశ్ రావు ప్రశ్నించారు. అక్రమ అరెస్టులు చేసిన వారిని తక్షణం వదిలిపెట్టాలన్నారు. నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## ఢిల్లీ హైకోర్టులో ఎమ్మెల్సీ కవితకు చుక్కెదురు

**హైదరాబాద్ పెన్ పవర్:**ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్టై తీహార్ జైల్లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు ఢిల్లీ హైకోర్టులో చుక్కెదురైంది. కోర్టు ఆమెకు బెయిల్‌ను నిరాకరించింది. ఈడీ, సీబీఐ... రెండు కేసుల్లోనూ ఆమె బెయిల్ పిటిషన్లను హైకోర్టు తిరస్కరించింది. మద్యం పాలసీ కేసులో మొదట ఈడీ, ఆ తర్వాత సీబీఐ అరెస్ట్ చేసింది. ఈ రెండు కేసుల్లోనూ కవిత బెయిల్ కోరుతూ పిటిషన్లు దాఖలు చేశారు. కానీ ఆమెకు నిరాశ ఎదురైంది. దర్యాప్తు సంస్థలు ఈడీ, సీబీఐ వాదనలతో ఏకీభవించిన హైకోర్టు కవితకు బెయిల్ మంజూరు చేసేందుకు నిరాకరించింది. మూడు నెలలకు పైగా ఆమె తీహార్ జైల్లో ఉంటున్నారు. ఈ క్రమంలో సీబీఐ, ఈడీ కేసుల్లో కవిత రౌస్ అవెన్యూ కోర్టులో బెయిల్ పిటిషన్లు దాఖలు చేశారు. అక్కడ బెయిల్ రాకపోవడంతో హైకోర్టును ఆశ్రయించారు. ఇక ఇప్పుడు బెయిల్ కోసం కవిత సుప్రీంకోర్టును ఆశ్రయించే అవకాశాలు ఉన్నాయి.

## గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న బిల్లులపై చర్చ

భేటీ అనంతరం లంచ్ చేయనున్న సీఎం, గవర్నర్

రేవంత్ రెడ్డి వెంట సలహాదారు వేం నరేందర్ రెడ్డి

హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణ గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న వివిధ బిల్లులపై ఆయన గవర్నర్‌తో చర్చించారు. భేటీలో అసెంబ్లీ సమావేశాలు, నామినేటెడ్ ఎమ్మెల్సీల అంశం, మంత్రివర్గ విస్తరణ అంశంపై వారు చర్చిస్తున్నట్లుగా తెలుస్తోంది. దాదాపు గంట నుంచి వారి మధ్య చర్చ సాగుతోంది. ఆ తర్వాత ఇరువురు కలిసి లంచ్ చేయనున్నారు. రేవంత్ రెడ్డి వెంట ఆయన సలహాదారు వేం నరేందర్ రెడ్డి కూడా ఉన్నారు.



# యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్ ఫలితాల విడుదల

**1,056 పోస్టుల భర్తీ కోసం యూపీఎస్సీ సివిల్స్-2024**

**జూన్ 16న దేశవ్యాప్తంగా ప్రిలిమ్స్ పరీక్ష**

**upsc.gov.in వెబ్ సైట్ లో ఫలితాల విడుదల**



హైదరాబాద్ పెన్ పవర్:యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) నేడు సివిల్స్ ప్రిలిమ్స్ ఫలితాలు విడుదల చేసింది. ప్రిలిమ్స్ లో ఉత్తీర్ణులైన వారు యూపీఎస్సీ మెయిన్స్ కు అర్హత పొందుతారు. సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్ష జూన్ 16న దేశవ్యాప్తంగా నిర్వహించారు. ప్రిలిమ్స్ పరీక్షలో మొత్తం 400 మార్కులకు గాను రెండు పేపర్లు అబ్జెక్టివ్ విధానంలో ఉంటాయి. upsc.gov.in వెబ్ పోర్టల్ లో యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్ ఫలితాలు పొందుపరిచినట్టు యూపీఎస్సీ వెల్లడించింది. కాగా, యూపీఎస్సీ సివిల్స్-2024 నోటిఫికేషన్ ప్రకారం... కేంద్ర సర్వీసులు, వివిధ ప్రభుత్వ విభాగాల్లో 1,056 ఖాళీలను భర్తీ చేయనున్నారు. ఇందులో అత్యున్నత సర్వీసులైన ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ (ఇండియన్ ఫారెన్ సర్వీస్) కూడా ఉన్నాయి.

# 'ఫేక్ ప్రచారం' కట్టడికి ఐరాస విలువైన సూచన

**సోషల్ మీడియాలో షేర్ చేసే ముందు జాగ్రత్తలు**

**ఐదు ప్రశ్నలు వేసుకున్నాకే షేర్ చేయాలన్న ఐరాస**

**విద్వేషం, ఆందోళనల కట్టడికి ఇదే మంచి మార్గమని వివరణ**




హైదరాబాద్ పెన్ పవర్:సోషల్ మీడియా వాడకం విస్తృతంగా పెరిగిన ఈ రోజుల్లో ఫేక్ వార్తల కట్టడి సవాల్ గా మారిందని ఐక్యరాజ్య సమితి (ఐరాస) పేర్కొంది. జూన్ 30న ప్రపంచ సామాజిక మాధ్యమాల దినోత్సవం సందర్భంగా సోషల్ మీడియా యూజర్లకు విలువైన సూచనలు చేసింది. తప్పుడు సమాచారం వ్యాప్తి వల్ల విద్వేషం, ఆందోళనలు చెలరేగే ముప్పు ఉందని గుర్తుచేసింది. దీనిని అరికట్టేందుకు ఎవరికి వారే పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. సామాజిక మాధ్యమాలలో ఏదైనా సమాచారాన్ని ఇతరులకు షేర్ చేసే ముందు ఐదు ప్రశ్నలు వేసుకోవాలని, వాటికి సంతృప్తికరమైన జవాబు లభిస్తేనే షేర్ చేయాలని సలహా ఇచ్చింది. అవేంటంటే..

**మీకు అందిన సమాచారాన్ని రూపొందించింది ఎవరు?**

అది తాజా సమాచారమేనా?

ఆ సమాచారానికి మూలం ఏమిటి?

దానిని మీకు పంపించింది ఎవరు?

మీకు అందిన సమాచారాన్ని ఇతరులతో పంచుకోవడానికి కారణమేంటి?

ఈ జాగ్రత్తలు తీసుకుంటే సోషల్ మీడియాలో ఫేక్ ప్రచారానికి అడ్డుకట్ట వేయొచ్చని ఐరాస పేర్కొంది.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు : మంత్రి పొంగులేటి



**హైదరాబాద్ పెన్ పవర్:** పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఇందిరమ్మ ఇండ్ల పథకానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అధికారంలోకి వచ్చిన రెండు నెలలకే ఈ పథకాని భద్రాచలం రాములవారి సన్నిధిలో ప్రారంభించామని చెప్పారు. ఈ ఏడాది పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇండ్లను నిర్మించబోతున్నామని ఇందుకు అనుగుణంగా వచ్చే బడ్జెట్లో నిధుల కేటాయింపులు కూడా జరుపుతున్నామని వెల్లడించారు. సచివాలయంలో హౌసింగ్ పై ఆయనసమీక్ష నిర్వహించారు. వచ్చే ఐదు సంవత్సరాల్లో రాష్ట్ర వ్యాప్తంగా 22.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు మంత్రి పొంగులేటి, మొదటి దశలో ఈ ఏడాది నియోజకవర్గానికి 3 వేల500 ఇండ్ల చొప్పున 4 లక్షల16 వేల 500 ఇండ్లు, రిజర్వ్ కోట కింద 33 వేల 500 ఇండ్లు నిర్మించాలని నిర్ణయించామన్నారు. ఇందుకు అవసరమైన 22 వేల 500 కోట్ల రూపాయలను బడ్జెట్లో కేటాయించాలని ఆర్థిక శాఖ మంత్రికి వెల్లడించామన్నారు. గడచిన పది సంవత్సరాలలో సొంత ఇంటి సాకారం అనేది పేదవారికి అందని ద్రాక్షలా మారిందని మంత్రి పొంగులేటి ఆవేదం వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లు ఇప్పటికి కనిపిస్తున్నాయని అన్నారు. పేదలు ఆత్మగౌరంతో బతకాలన్న ఆలోచనతో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టామని, రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతను గుర్తించి పనిచేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.

# బీఆర్ఎస్‌కు భారీ షాక్... రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్సీ బండ ప్రకాశ్

## ప్రకాశ్ ముదిరాజ్ వరంగల్ జిల్లాకు చెందిన నాయకుడు

## బీఆర్ఎస్ నుంచి వరుసగా కాంగ్రెస్‌లో చేరుతున్న నేతలు

## తాజాగా బండ ప్రకాశ్ కావడంతో ప్రాధాన్యత

**హైదరాబాద్ పెన్ పవర్:**బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డాక్టర్ బండ ప్రకాశ్ ముదిరాజ్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ఆయన అంతకుముందు రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడిగా ఉన్నారు. ప్రకాశ్ ముదిరాజ్ వరంగల్ జిల్లాకు చెందిన నాయకుడు. ఇప్పటికే బీఆర్ఎస్ నుంచి పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇప్పుడు బండ ప్రకాశ్ ముఖ్యమంత్రిని కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది.



**ముఖ్యమంత్రితో యంగోన్ కార్పోరేషన్ సీఈవో**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో యంగోన్ కార్పోరేషన్ సీఈవో, చైర్మన్ కిహాక్ సంగ్ బృందం భేటీ అయింది. సోమవారం సాయంత్రం సచివాలయంలో ఈ భేటీ జరిగింది.

ఈ భేటీలో మంత్రి శ్రీధర్ బాబు, యంగోన్ కార్పోరేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# సీబీఐ అరెస్టుపై కోర్టుకెక్కిన కేజ్రీవాల్

**తనకు కింది కోర్టు రిమాండ్ విధించడాన్ని తప్పుబట్టిన ఢిల్లీ సీఎం**

**ఈ కేసులో ఆయన్ను ఈ నెల 12 వరకు జ్యుడీషియల్ కస్టడీకి పంపిన కింది కోర్టు**

**ఇదే కేసులో మార్చి 21న కేజ్రీవాల్ ను అరెస్టు చేసిన ఈడీ**

**కింది కోర్టు బెయిల్ ఇవ్వగా దానిపై స్టే విధించిన ఢిల్లీ హైకోర్టు**


**హైదరాబాద్ పెన్ పవర్:** ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో సీబీఐ తనను అరెస్టు చేయడాన్ని, రిమాండ్ కు తరలించడాన్ని ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేశారు. అలాగే తనను మూడు రోజులపాటు సీబీఐ కస్టడీకి అప్పగిస్తూ జూన్ 26న ట్రయల్ కోర్టు జారీ చేసిన ఆదేశాలను కూడా ఆయన తప్పుబడుతూ కోర్టుకెక్కారు. సీబీఐ తనను అరెస్టు చేయడం చట్టబద్ధమేనంటూ ఢిల్లీలోని ట్రయల్ కోర్టు జూన్ 26న ఆదేశాలు జారీ చేయడం.. తనను 3 రోజుల సీబీఐ కస్టడీకి అప్పగించిన నేపథ్యంలో ఆయన హైకోర్టును ఆశ్రయించారు. మూడు రోజుల సీబీఐ కస్టడీ ముగియడంతో జూన్ 29న ట్రయల్ కోర్టు కేజ్రీవాల్ ను జులై 12 దాకా అంటే మొత్తం 14 రోజులపాటు జ్యుడీషియల్ కస్టడీకి తరలించాలని ఆదేశించింది.



పాత చిత్రం

కేజ్రీవాల్ ను కస్టడీకి ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసే సమయంలో ట్రయల్ కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులోని ప్రధాన కుట్రదారుల్లో ఒకరిగా కేజ్రీవాల్ పేరు బయటకు వచ్చిందని గుర్తుచేసింది. అలాగే ఈ కేసు దర్యాప్తు ఇంకా కొనసాగుతున్నందున ఆయన కస్టడీ అవసరమని పేర్కొంది. అంతకుముందు వాదనల సందర్భంగా సీబీఐ ట్రయల్ కోర్టుకు కేజ్రీవాల్ తమ దర్యాప్తుకు సహకరించడం లేదని తెలిపింది. తాము అడిగిన ప్రశ్నలకు నేరుగా సమాధానాలు ఇవ్వడం లేదని తెలిపింది. ఇప్పటికే ఈ కేసులో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఆయన్ను మార్చి 21న అరెస్టు చేసింది. ఢిల్లీ ప్రభుత్వ నూతన మద్యం విధానంలో భారీగా డబ్బు చేతులు మారిందని.. ఇందులో మనీలాండరింగ్ జరిగిందన్న ఆరోపణలపై ఈడీ ఈ కేసు నమోదు చేసింది. ఈ కేసులో ఢిల్లీలోని ట్రయల్ కోర్టు ఇటీవల ఆయనకు బెయిల్ ఇవ్వగా ఢిల్లీ హైకోర్టు దానిపై స్టే విధించింది. ఈ కేసులో 17 మందిని నిందితులుగా పేర్కొంటూ ఈడీ ఇప్పటికే నాలుగు చార్జిషీట్లు కోర్టులో దాఖలు చేసింది. కేజ్రీవాల్ కు అత్యంత సన్నిహితుల్లో ఒకరైన ఆప్ మీడియా ఇన్ చార్జి విజయ్ నాయర్ వివిధ మద్యం తయారీ సంస్థలు, మద్యం వ్యాపారులను ముడుపులు అడిగారని ఈడీ ఆరోపిస్తోంది. ముడుపులు ఇచ్చే సంస్థలు, వ్యాపారులకు అనుకూలంగా 2021%-%22 ఎక్సైజ్ పాలసీలో నిబంధనలు పొందుపరుస్తామని ఆయన హామీ ఇచ్చినట్లు ఈడీ పేర్కొంది. ఇందుకు అంగీకరించిన సౌత్ గ్రూప్ సహా కొన్ని సంస్థలతోపాటు కొందరు వ్యాపారుల నుంచి సుమారు రూ. 100 కోట్ల ముడుపులు తీసుకున్నారని తెలిపింది. ఆ సొమ్మును హవాలా మార్గం ద్వారా పార్టీ ఖాతాలోకి మళ్లించారని.. అందులో సుమారు రూ. 44 కోట్లను 2021%-%22 గోవా అసెంబ్లీ ఎన్నికల్లో ఖర్చు చేశారని వివరించింది.ఎక్సైజ్ పాలసీపై రాజకీయ దుమారం రేగడంతో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా 2022 జూలైలో ఈ వ్యవహారంపై సీబీఐ దర్యాప్తునకు ఆదేశించింది. దీంతో కేజ్రీవాల్ ప్రభుత్వం ఎక్సైజ్ పాలసీని రద్దు చేసింది.

# ఈ విషయం మీకు తెలుసా..రోబోల్లో కూడా రక్త ప్రసరణ ఉంటుందట..

**హైదరాబాద్ పెన్ పవర్:** అధిక పని ఒత్తిడి.. ఎక్కువసేపు పని చేయలేకపోవడం.. అయినా వీటికి ఖర్చు చాలా ఎక్కువతో చాలా కంపెనీలు సతమతమవుతున్నాయి. అయితే ఇలాంటి వాటికి చెక్? పెట్టేందుకు వన్? టైం పెట్టుబడి పెట్టి.. ఉద్యోగస్తులతో పని లేకుండా రోబో వ్యవస్థను ఏర్పాటు చేసుకుంటున్నాయి. అయితే రోబోల్లో బ్యాటరీ చార్జింగ్?ఉన్నంతసేపు చకాచకా పని చేసుకుంటూ పోతాయి. కాని చార్జింగ్? అయిపోయిందా సరే అవి అక్కడ ఆగిపోతాయి. అయితే ఇక అలా జరుగకుండా .. మనుషుల్లో రక్తం ప్రవహించిన విధంగా రోబోల్లో కూడా రక్తం ప్రవహించే విధంగా ఏర్పాటు చేస్తున్నారు టెక్? నిపుణులు. బ్యాటరీ చార్జింగ్? అయిపోయినప్పుడు వర్క్? ఆగకుండా.. రోబోలు బ్లడ్?తో చార్జింగ్ అవుతాయి. మనుషులకు సాధ్యం కానీ పనుల్ని రోబోలు మ నున చేస్తున్నాయ్. కానీ, మనుషులు చేసేంత సేపు మాత్రం చేయలేకపోతున్నాయి. అందుకు కారణం వాటిలో ఎనర్జీ లెవల్స్ తక్కువగా ఉండటం. అంటే బ్యాటరీ అయిపోగానే అవి పని చేయడం ఆగిపోతుందన్న మాట. అదే మనిషిలో ఐతే ప్రతీ పార్ట్ పని చేసేందుకు రక్తం సాయపడుతుంది. కానీ, రోబోలో అలాంటి వ్యవస్థ ఉండదు కదా!. కానీ, ఇక ముందు అలాంటి రక్తప్రసరణ వ్యవస్థలు రోబోల్లోనూ చూడబోతున్నాం. అమెరికా, కార్నెల్ యూనివర్సిటీ పరిశోధకులు రీసెంట్? గా రక్తప్రసరణ వ్యవస్థలాంటి మెకానిజంతో ఓ రోబో లయన్ ఫిష్? ను తయారు చేశారు.





పెన్సిల్వేనియా యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ జేమ్స్ పీకూ ఆ రోబో ఫిష్ రూపకర్త. నీళ్లలో ఎక్కువసేపు ఉండేలా దానిలో ఒక స్పెషల్ వ్యవస్థను రూపొందించారు. ఈ రోబో ఫిష్ స్ఫూర్తితోనే ఇప్పుడు హ్యూమనాయిడ్ రోబోలను తయారు చేయబోతున్నారు. ఈ ప్రయోగాలు సక్సెస్ అయితే ఎక్కువ రోజులు పని చేసే రోబోలు మన ముందుకు వస్తాయి.

**ఎట్ల పని చేస్తదంటే..**

రోబోలో బ్యాటరీకి అనుసంధానంగా కృత్రిమ నాళాల వ్యవస్థ ఉంటుంది. దీంట్లో రోబోకు ఎనర్జీ అందించే హైడ్రాలిక్ లిక్విడ్ను (రోబో బ్లడ్) నింపుతారు. రోబోకి ఉండే బ్యాటరీ డౌన్ అయిపోగానే.. రోబోకు బ్లడ్ ప్రవాహం ద్వారా కావాల్సిన ఎనర్జీ అందుతుంది. దాంతో రోబో పని చేయడం ఆగదు. ప్రస్తుతం ప్రయోగ దశల్లో ఉన్న ఈ పరిశోధనలు పాజిటివ్ రిజల్ట్స్ వచ్చాయని కార్నెల్ యూనివర్సిటీ అసోషియేట్ ప్రొఫెసర్ రాబ్ షెఫర్డ్ చెబుతున్నారు. సైంటిఫిక్ మెషీన్లకు, సముద్ర గర్భంలో పరిశోధనలకు, గ్రహాంతర అన్వేషణలకు ఈ బ్లడ్ రోబోలు ఉపయోగపడతాయని ఆయన అంటున్నాడు.

# అరాచకం... దక్షిణ కొరియా పాటలు విన్నాడని... ఉత్తర కొరియా యువకుడికి బహిరంగ ఉరి

**రెండేళ్ల క్రితం నాటి ఘటన వెటలుగులోకి**

**ఏ వినోదమూ లేకుండా జీవితం నిస్సారంగా సాగుతుండడంపై నార్త్ కొరియా యువతలో ఆవేదన**

**'రియాక్షనరీ ఐడియాలజీ అండ్ కల్చర్'ను నిషేధిస్తూ తీసుకువచ్చిన చట్టాన్ని ఉల్లంఘించాడని యువకుడికి మరణశిక్ష**

**హైదరాబాద్ పెన్ పవర్:** దక్షిణ కొరియా మ్యూజిక్ విన్నాడని, దక్షిణ కొరియా సినిమాలు చూశాడని ఆరోపిస్తూ ఉత్తర కొరియాలో 22 ఏళ్ల యువకుడికి బహిరంగంగా మరణశిక్ష అమలు చేశారు. 2022లో ఈ ఘటన జరగ్గా ఉత్తర కొరియా మానవహక్కుల సంఘం తాజాగా ఈ విషయాన్ని వెల్లడించింది. సౌత్ హ్వాంఘ్వే ప్రావిన్స్‌కు చెందిన యువకుడు 70 కే-పాప్ (కొరియా పాప్యులర్) పాటలు వినడంతోపాటు 3 సినిమాలు చూసినట్టు నిర్ధారణ కావడంతో అతడిని బహిరంగంగా ఉరితీశారు.

'రియాక్షనరీ ఐడియాలజీ అండ్ కల్చర్' ను నిషేధిస్తూ తీసుకువచ్చిన చట్టాన్ని ఆ యువకుడు ఉల్లంఘించినట్టు అభియోగాలు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో ఆ అభియోగాలు నిజమని తేలడంతో బహిరంగంగా మరణశిక్ష అమలుచేశారు.

సౌత్ కొరియాను ఆగర్భ శత్రువుగా భావించే కిమ్ తండ్రి కిమ్ జోంగ్ ఇల్ హయాంలోనే ఇలాంటి చట్టాలు రూపొందగా, కిమ్ హయాంలో ఇవి మరింత పదునెక్కాయి. కె-పాప్, కె-డ్రామా అనేవి దక్షిణ కొరియా సంగీతం, వెబ్ సిరీస్ లకు రూపాలు. ఇటీవల వీటిపై నార్త్ కొరియా యువత మనసు పారేసుకుంటోంది. జీవితంలో ఇలాంటి ఏ వినోదమూ లేకుండా నిస్సారంగా బతకడం కంటే చావు మేలంటూ ఉత్తర కొరియా యువత బహిరంగంగానే చెబుతూ చట్టాలను ధిక్కరిస్తోంది. ఈ నేపథ్యంలో అక్కడి అధికారులు తరచూ ప్రజల మొబైల్ ఫోన్లను తనిఖీ చేయడాన్ని అలవాటుగా మార్చుకున్నారు.

నార్త్ కొరియాలో చట్టాలు ఎంత కఠినంగా ఉంటాయంటే.. పెట్టుబడిదారీ ఫ్యాషన్ పోకడలపై అక్కడ నిషేధం ఉంది. అంటే, కేశాలంకరణ, స్కిన్నీ జీన్స్, విదేశీ భాషలు ఉన్న టీషర్టులు ధరించడం, జుట్టుకు సంప్రదాయేతర రంగులు పూసుకోవడం, వధువు తెల్లని దుస్తులు ధరించడం, వరుడు వధువును మోసుకెళ్లడం, సన్ గ్లాసెస్ ధరించడం, మద్యం తాగేందుకు వైన్ గ్లాస్‌లను ఉపయోగించడం వంటివి అక్కడ తీవ్రమైన నేరాలు.



# రోడ్డుపై 8 అడుగుల భారీ మొసలి సంచారం..

**భారీ వర్షాలకు సమీపంలోని నది నుంచి కొట్టుకొచ్చిన మకరం**

**వాహనాలు తిరుగుతున్నా లెక్కచేయకుండా కలియతిరిగిన వైనం**

**మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లాలో ఘటన**

**బెంబేలెత్తిన స్థానికులు.. జనావాసాల్లోకి మొసళ్లు రాకుండా చర్యలు చేపట్టాలని వినతి**



**హైదరాబాద్ పెన్ పవర్:** మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలకు నదులు, జలపాతాలన్నీ ఉప్పొంగుతున్నాయి. దీంతో అక్కడక్కడా జలచరాలు జనావాసాల్లోకి కొట్టుకొస్తున్నాయి. తాజాగా రత్నగిరి జిల్లాలోని తీరప్రాంతమైన చిప్లన్ లోని చించ్ నాకా పరిసరాల్లో ఆదివారం రాత్రి ఓ 8 అడుగుల మొసలి పక్కనే ఉన్న నది నుంచి రోడ్డుపైకి కొట్టుకొచ్చింది. వాహనాలు తిరుగుతున్నా ఏమాత్రం లెక్కచేయకుండా సంచరిస్తూ హల్ చల్ చేసింది. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ గా మారింది. రోడ్డుపై మొసలి ఠీవీగా సంచరించడాన్ని చూసిన స్థానికులంతా భయాందోళనలకు గురయ్యారు. మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లాలో చిత్తడి నేలలలో మొసళ్లు అధికంగా జీవిస్తున్నాయి. వాటిని మగ్గర్స్ అంటారు. దేశంలో మొత్తంగా మగ్గర్స్ జాతి మొసళ్లతోపాటు ఉప్పునీటి మొసళ్లు, ఘూరియల్ మొసళ్లు ఉన్నాయి. రత్నగిరి జిల్లాలో గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో మొసళ్లకు ఆవాసంగా ఉన్న శివ నది నుంచి ఈ మొసలి కొట్టుకొచ్చి ఉంటుందని అధికారులు భావిస్తున్నారు.

అయితే మొసళ్లు జనావాసంలోకి రాకుండా రక్షణ చర్యలు చేపట్టాలని తీర ప్రాంతవాసులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇటీవల యూపీలోని బులంద్ షహర్ లోనూ ఈ తరహా ఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. అక్కడి గంగా నది కాలువ నుంచి ఓ 10 అడుగుల భారీ మొసలి బయటకు వచ్చింది. అధికారులు దాన్ని పట్టుకొనేందుకు ప్రయత్నించగా ఇనుప రెయిలింగ్ మీద నుంచి దూకేందుకు ప్రయత్నించింది. చివరకు అధికారులు దాన్ని బంధించి తిరిగి నీటిలో విడిచిపెట్టారు.

# ఏదో చేస్తున్నారు : 7 వేల కోట్ల విలువైన 2 వేల నోట్లు ఇంకా జనం దగ్గరే ఉన్నాయ్




**హైదరాబాద్ పెన్ పవర్:** రూ.రెండు వేల నోట్ల రద్దు చేసిన తర్వాత 97.87శాతం రూ.వేల నోట్లు బ్యాంకుల్లోకి వచ్చాయని సోమవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సోమవారం ప్రకటించింది. ఇంకా రూ.7వేల 755 కోట్ల విలువైన రూ.2వేల నోట్లు ప్రజల వద్దే ఉన్నాయని, అవి రావాల్సి ఉందని ఆర్బీఐ వెల్లడించింది. 2023 మే 19న రూ.2వేల నోట్లు ఉపసంహరించుకుంటున్నట్టు ఆర్బీఐ ప్రకటించిన విషయం తెలిసిందే. చలామణి రద్దు చేసినప్పటికీ ఈ నోట్ల విలువ రూ.3.56 లక్షల కోట్లు. అయితే 2024 అక్టోబర్ 7దాకా దేశంలోని అన్ని బ్యాంకుల్లో రూ.2,000 నోట్ల మార్పిడి జరిగింది. గడువు ముగిసిన తర్వాత హైదరాబాద్‌తోపాటు దేశవ్యాప్తంగా ఉన్న 19 ఆర్బీఐ కార్యాలయాల్లో మాత్రమే రెండు వేల నోట్ల మార్పిడి జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వం నవంబర్ 2016లో రూ. 2000 నోట్లను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. అప్పుడు చలమాణిలో ఉన్న రూ. 1,000, రూ.500 నోట్లను రద్దు చేసి రూ.2వేల నోట్లను చలామణిలోకి తెచ్చింది.

# నేడు మహబూబాబాద్, ఖమ్మం జిల్లాల్లో మంత్రి పొంగులేటి పర్యటన

- సీతారామ ప్రాజెక్ట్ పాలేరు లింకు కాలువల సందర్శన
- పాలేరు నియోజకవర్గ అభివృద్ధి పనుల పై అధికారులతో సమీక్ష

**హైదరాబాద్ పెన్ పవర్::** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మహబూబాబాద్, ఖమ్మం జిల్లాల్లో మంగళవారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 9:30 గంటలకు మహబూబాబాద్ జిల్లా తోడేళ్లగూడెం వద్ద సీతారామ ప్రాజెక్ట్ పాలేరు లింకు కాలువను పరిశీలిస్తారని పేర్కొన్నారు. 10 గంటలకు ఖమ్మం జిల్లా పాలేరు నియోజక వర్గంలోని తిరుమలాయపాలెం మండలం తిప్పారెడ్డిగూడెం చేరుకొని సీతారామ ప్రాజెక్ట్ పాలేరు లింక్ కెనాల్ ఆకేరు జలధారను సందర్శిస్తారని తెలిపారు. 11 గంటలకు దమ్మాయిగూడెంలో సొరంగ ప్రవేశ భాగాన్ని పరిశీలిస్తారని పేర్కొన్నారు. 11:30 గంటలకు బీరోలు కెనాల్ సొరంగ ఆడిట్ ను పరిశీలిస్తారని తెలిపారు. ఆ తర్వాత మధ్యాహ్నం 12:30 గంటలకు కూసుమంచి మండలం పోచారం కెనాల్ సొరంగ నిష్క్రమణ భాగాన్ని, మధ్యాహ్నం 1:30 గంటలకు నర్సింహులగూడెం గ్రావిటీ కెనాల్ ను పరిశీలిస్తారని దయాకర్ రెడ్డి తెలిపారు. అనంతరం మధ్యాహ్నం మూడు గంటల నుంచి కూసుమంచి లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో పాలేరు నియోజకవర్గ అభివృద్ధి పనులపై రెవెన్యూ, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, ఇరిగేషన్, నియోజకవర్గంలోని మండల అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. కావున మంత్రి పర్యటనలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.



# నూతన చట్టాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..



- అన్ని నేరాల్లో శిక్షలు కఠినతరం..
- తల్లాడ ఎస్సై బి. కొండలరావు సూచన..
- జిల్లాలో కొత్త చట్టాల పట్ల నెలపాటు శిక్షణ ఇచ్చిన తల్లాడ ఎస్సై..



**హైదరాబాద్ పెన్ పవర్:** దేశవ్యాప్తంగా జూలై 1 నుండి పోలీస్ శాఖలో నూతన చట్టాలు అమలైతున్నా యని, వీటిపట్ల నేరగాళ్లు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తల్లాడ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బి. కొండలరావు సూచించారు. సోమవారం ఆయన తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. ఇప్పటివరకు ఐపిసి, సిఆర్పీసీ, ఐఈఏ చట్టాలు ఉండేవని, వాటి స్థానంలో మరో మూడు కొత్త చట్టాలు వచ్చినట్లు వెల్లడించారు. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్ష సంహిత(బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య అధినియమ్(బీఎస్ఏ), ఈ మూడు అమల్లోకి వచ్చాయన్నారు. ఈ చట్టాలతో బాధితులకు సత్వర న్యాయంతో పాటు దర్యాప్తు చేసే అధికారి పై మరింత బాధ్యతను పెంచారు. అన్ని నేరాల్లో శిక్షలు పెంచినట్లు వెల్లడించారు. 33 నేరాల్లో గతంలో కంటే పెంచారని, 83 నేరాల్లో జరిమానా పెంచినట్లు వివరించారు. 23 నేరాల్లో కనీస శిక్ష అమలు చేస్తున్నట్లు తెలిపారు. సాక్షులు, నిపుణులు, నేరస్థులు కూడా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టు నందు హాజరు కావచ్చునన్నారు. ప్రస్తుతం శిక్షలు కఠినంగా ఉన్నందున ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఒకసారి నేరం చేసిన వ్యక్తి మరోసారి అదే నేరం చేస్తే ఆ వ్యక్తిపై కఠినంగా శిక్షలు ఉంటాయన్నారు.

జిల్లాలో నూతన చట్టాల పట్ల శిక్షణ ఇచ్చిన తల్లాడ ఎస్సై..

ఈ నూతన చట్టాల పట్ల గత నెల రోజుల నుండి ఖమ్మం సిపి ఆధ్వర్యంలో జిల్లాలో మూడు చోట్ల జిల్లాలో పనిచేస్తున్న పోలీస్ సిబ్బంది అందరికీ ముందుగానే తల్లాడ ఎస్ఐ శిక్షణ అందించారు.

# తెలంగాణ ముదిరాజ్ సమాజ్ పోస్టర్ ఆవిష్కరణ

- ఆవిష్కరించిన అఖిల భారత కోలి సమాజ్ జాతీయ అధ్యక్షులు భవాలియ
- ముదిరాజ్ ల సమస్యల పరిష్కారానికి, ముదిరాజ్ సమాజ్ సంఘం నిత్యం పోరాటం చేస్తుంది
- తెలంగాణ ముదిరాజ్ సమాజ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు దారం యువరాజ్







**హైదరాబాద్ పెన్ పవర్:** డిల్లి లో అఖిల భారత కోలి సమాజ్ జాతీయ అధ్యక్షులు భవాలియ చేతుల మీదుకు తెలంగాణ ముదిరాజ్ సమాజ్ సంఘం పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భం గా తెలంగాణ ముదిరాజ్ సమాజ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు దారం యువరాజ్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ లో ముదిరాజ్ లు రాజకీయంగా ,ఆర్థికంగా ,సామాజికంగా వెనకబడ్డారు,ముదిరాజ్ సమాజం మీద పార్టీ లు చిన్న చిన్న చూపు చూస్తున్నాయి అని అన్నారు. ముదిరాజ్ ల అభివృద్ధికి ,ముదిరాజ్ ల సమస్యల పరిష్కారానికి, ముదిరాజ్ సమాజ్ సంఘం నిత్యం పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు తెలంగాణ ముదిరాజ్ సమాజ్ నాయకులు తదితరులు పాల్గొన్నారుద

# మృతుని కుటుంబానికి నమిల కేదారి గౌడ్ సాయం



**హైదరాబాద్ పెన్ పవర్::** రాజాపేట గ్రామంలో మరణించిన చల్లూరు బిక్షపతి కుటుంబానికి స్వాతి చికెన్ సెంటర్ కేదారి గౌడ్ సోమవారం 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు మహేందర్ గౌడ్, ఎర్ర గోకుల కృష్ణ, చింతల కిష్టయ్య, లక్ష్మయ్య కనకయ్య సదాల్ రాజనర్స్ నాని అవినాష్ ప్రశాంత్ మహేష్ ప్రవీణ్ చింటూ సాయి గణేష్ మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించారు

# పానీపూరీ తింటున్నారా?.. అయితే, ముందుగా ఇది చదవండి!


- పానీపూరీలో క్యాన్సర్ కారకాలు
- కర్ణాటకలో పానీపూరీ బండ్ల నుంచి నమూనాల సేకరణ
- మనుషులు తినడానికి కొన్ని పనికిరావని తేల్చిన వైనం
- చాలావాటిలో అనారోగ్యానికి కారణమయ్యే కృత్రిమ రంగులు



**హైదరాబాద్ పెన్ పవర్:** పానీపూరీ.. దీనికి ఉండే క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు ప్రతిచోటా కనిపించే ఈ బండి వద్ద ఎప్పుడు చూసినా జనం బారులు తీరుతూ కనిపిస్తారు. ఎంతో రుచిగా ఉండే ఈ పానీపూరి ఆరోగ్యాన్ని కూడా అంతగానే దెబ్బతీస్తుందని, దీంట్లో కేన్సర్ కారకాలు ఉన్నాయని తాజాగా బయటపడింది. కర్ణాటకలో ఫుడ్ సేఫ్టీ అధికారులు నిర్వహించిన తనిఖీల్లో ఈ విషయం వెలుగు చూసింది. వారు సేకరించిన పానీపూరీ నమూనాల్లో 22శాతం ఆరోగ్య ప్రమాణాలకు దూరంగా ఉన్నట్టు గుర్తించారు. మొత్తం 260 శాంపిళ్లు సేకరించగా వాటిలో 41 నమూనాల్లో కేన్సర్‌కు కారణమయ్యే కృత్రిమ రంగులు, కార్సినోజెనిక్ ఏజెంట్లు ఉన్నట్టు గుర్తించారు. మరో 18 శాంపిళ్లు అసలు మనుషులు తినడానికే పనికిరావని తేల్చాయి. పానీపూరీ నాణ్యతపై ఫిర్యాదులు రావడంతో రాష్ట్రవ్యాప్తంగా రోడ్లపక్కన స్టాళ్లలో విక్రయించే శాంపిళ్లు సేకరించి పరీక్షించినట్టు ఫుడ్ సేఫ్టీ కమిషనర్ కె.శ్రీనివాస్ తెలిపారు. వాటిలో చాలా వరకు మనుషులు తినడానికి కూడా పనికిరానివి ఉన్నాయని తెలిపారు. అనారోగ్యానికి కారణమయ్యే బ్రిలియంట్ బ్లూ, సన్‌సెట్ యెల్లో, టార్ట్రాజైన్ వంటి రసాయనాలను పానీపూరీ శాంపిళ్లలో గుర్తించినట్టు వివరించారు. కర్ణాటక ప్రభుత్వం ఇటీవల గోబీ మంచూరియా, కాటన్ క్యాండీ వంటి వాటిలో ఉపయోగించే రంగులను నిషేధించింది. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఆరోగ్యశాఖ మంత్రి దినేశ్ గుండూరావు హెచ్చరించారు.

# డయాబెటిస్? అంటే ఏమిటి.. ఎన్ని రకాలు.. ఎందుకొస్తుందో తెలుసా..






**హైదరాబాద్ పెన్ పవర్:** :హైటెక్? యుగంలో టైం మనిషిని ఉరుకులు పెట్టిస్తుంది. ఆఫీస్, ఇల్లు.. ఈ రెండింటి మధ్యలో ట్రాఫిక్...రోజంతా బిజీ బీజీగా గడుపుతున్నారు. ఒత్తిడితో చాలా సతమతమవుతున్నారు. ఆఫీసుకు వెళ్లడంతోనే గబాగబా కంప్యూటర్? ఆన్? చేయడం.. ఏసీకింద కూర్చోవడం.. వర్క్?తో కుస్తీ పడటం. అయినా సరే.. శరీరానికి చెమట పట్టదు. అందుకే చెమట పట్టకుండా పనిచేస్తున్నాం కాబట్టి నీకు తోడుగా నేనున్నానని చెబుతూ దయాబెటిస్? వచ్చేస్తుంది. అదేనండి షుగర్? వ్యాధి. ఇక ఇది మనతో ఫ్రెండ్? షిప్? మొదలు పెట్టిందా అంటే ఏమీ తిననివ్వదు. నీవేం తినద్దు అంటే హెచ్చరిస్తూ.. నోటికి తాళం వేసింది. కాని అది మాత్రం మన శరీరాన్ని మాత్రం ఎంచక్కా ఆరగిస్తుంది దయాబెటిస్? . ఇంతకూ దయాబెటిస్? అంటే ఏమిటి.. అది ఎన్నిరకాలుగా ఉంటుందో తెలుసుకుందాం. . .శరీరంలో ఉపయోగపడకుండా మిగిలిపోయిన చక్కెర సాధారణ స్థితి కంటే ... ఎక్కువ మోతాదులో రక్తంలో ఉండటాన్ని దయాబెటిస్ అంటరు. దయాబెటిస్ టైప్-1,2,3 అని మూడు రకాలుగా ఉంటుంది.

టైప్ 1 :ఇన్సులిన్ డిపెండెంట్ దయాబెటిస్ ఎక్కువగా పిల్లల్లో వస్తుంది. శరీరంలోని క్లోమ గ్రంథిలో బీటా సెల్ నుంచి వచ్చే ఇన్సులిన్ ఉత్పత్తి పూర్తిగా ఆగిపోయినప్పుడు ఇది వస్తుంది. ఇన్సులిన్ కలిసినప్పుడే షుగర్ శక్తిగా మారుతుంది. దీని ఫలితంగా శరీరంలో శక్తి ఉండదు. ఇక శరీరంలో ఇన్సులిన్ ఉత్పత్తి లేదు కాబట్టి.. అప్పుడు బయటి నుంచి అందించాల్సి ఉంటుంది.

టైప్- 2 : నాన్ ఇన్సులిన్ డిపెండెంట్ దయాబెటిస్. అవసరమైన మోతాదులో ఇన్సులిన్ ఉత్పత్తి కాకపోవడం వల్ల వచ్చేది టైప్ 2. సాఫ్ట్? వేర్ ఇంజినీర్లు, ఊబకాయంతో ఉన్నవాళ్లలో, కాల్ సెంటర్లు, మార్కెటింగ్ వంటి రంగాలలో పని చేసే ఉద్యోగుల్లో ఇది ఎక్కువగా కనిపిస్తుంది.

టైప్3దయాబెటిస్: గర్భిణులకు వస్తది. దయాబెటిస్? ను నయం చేసే చికిత్స లేదు. కానీ, మంచి జీవనశైలి, డైట్ కంట్రోల్ చెయ్యొచ్చు. అందరిలాగే ఆరోగ్యంగా ఉండొచ్చు.పని ఒత్తిడిలో సమయానికి తిండి తినకపోవడం.. ఆకలిని చంపుకోవడం.. లేదా ఎక్కువగా తినడం.. ఎక్కువగా ఆయిల్? ఫుడ్? తినడం వంటి కారణాల వలన దయాబెటిస్? వస్తుంది. అయితే సాధారణ దయాబెటిస్ పేషంట్? కి జనరల్, ఐడియల్ డైట్, తిండిని బ్యాలెన్స్ చెయ్యడమే దీనిఫార్ములా. ఏది తిన్నా మరీ ఎక్కువ కాకుండా...మరీ తక్కువ కాదన్నమాట. అయితే, మీ మెడికల్ కండిషన్ మీద సందేహం ఉంటే... డాక్టర్ని సంప్రదించిన తర్వాతే డైట్ ని అనుసరించాలి.

ఇక హైదరాబాద్ నగరంలో 30 లక్షలకు మించి దయాబెటీస్ వారు ఉన్నారని %Health surveys% చెబుతున్నాయి. అంటే మొత్తం జనాభాలో మూడో వంతు అన్న మాట. హైదరాబాద్ నగరం దేశానికి రెండో రాజధాని మాట ఏమో గానీ%%షుగర్ / Diabetic capital అని పేరు వచ్చేసింది. ప్రతి మూడో వ్యక్తికీ షుగర్ ఉంటోంది అని తేలింది.